# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 257 | హైదరాబాద్ | మంగళవారం | 31- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# మన్మోహన్‌కు
# శాసనసభ ఘన నివాళి

- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సీఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు
- మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి
- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్నతీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ‚÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే మిగతా 2లో..

## విద్యార్థులపై లాఠీఛార్జి
# అమానుషం

- చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా
- బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక



న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన మిగతా 2లో..

## రైతులతో చర్చలకు
# సిద్ధమైన కేంద్రం

- జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

2 లో



# కాశ్మీర్‌ను కప్పేసిన మంచు దుప్పటి

- యూనివర్శిటీ పరీక్షలన్నీ వాయిదా

శ్రీనగర్,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:

కాశ్మీర్‌లో హిమపాతం కారణంగా భారీగా మంచు కురుస్తోంది. దీంతో అక్కడి ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసింది. డిసెంబర్ 30న జరగాల్సిన కాశ్మీర్ యూనివర్సిటీ పరీక్షలన్నీ వాయిదా పడ్డాయి. కాశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో విపరీతమైన మంచు కురుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూనివర్సిటీ మిగతా 2లో...



# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన మిగతా 2లో...



## హైదరాబాద్‌లో
# సత్య నాదెళ్ల

- మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్
- ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి



హైదరాబాద్,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:

తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరి న్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్ల ను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ మిగతా 2లో..

## అమెరికా మాజీ అధ్యక్షుడు
# జిమ్మీకార్టర్ కన్నుమూత

- 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ
- ప్రధాని మోడీ సంతాపం

2 లో



## రేవంత్ ఎందులో గొప్పో
# పవన్‌కే తెలియాలి

- పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్



కరీంనగర్,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో...

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
మంగళవారం 31 డిసెంబర్ 2024

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

మెదటిపేజీ తరువాయి

విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు‘ అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్‌ఎస్ తరపున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శిలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్ధమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు.

విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. అవమానం చేస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసిన మహోన్నతులు వణకరు, బెనకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్ సింగ్‌లో చూశాం అన్నారు. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం' అని కేటీఆర్ అన్నారు.

# రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

**న్యూఢిల్లీ,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:**

రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమీందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

మెదటిపేజీ తరువాయి

ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చేడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మీషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమీషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ఉగాది నుంచి ఉచిత బస్సు ప్రయాణం

### - ఉన్నతస్థాయి సమీక్షలో చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్30(ప్రజాక్షేత్రం**

అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోని మరో హామీని నెరవేర్చే దిశగా ఏపీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరుపుతున్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీఎండీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అంశంపై తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశర చేశారు.

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

మెదటిపేజీ తరువాయి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలి పేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం.

ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కింద న్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు.పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్ కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం. మన్మోహన్ మృతిపై ప్రపంచ దేశాలు స్పందించా యని మన్మోహన్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు.

## అమెరికా మాజీ అధ్యక్షుడు

# జిమ్మికార్టర్ కన్నుమూత

**వాషింగ్టన్,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:**

అమెరికా 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. వితరణశీలి, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత జిమ్మీకి భారత్‌తోనూ మంచి అనుబంధం ఉంది. భారత్‌కు సన్నిహితుడిగా పేరొందిన జిమ్మీ కార్టర్‌కు మనదేశంతో విడదీయరాని బంధం ఉన్నట్లు చెబుతుంటారు. ఆయన మృతికి భారత ప్రధాని నరేంద్రమోడీ సంతాపం వ్యక్తం చేశారు. 'అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ గొప్ప రాజనీతిజ్ఞుడు. ఆయన ప్రపంచ శాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. భారత్- అమెరికా ఇరు దేశాల మధ్య బంధాలను పెంపొందించేందుకు ఆయన కృషి చేశారు. ఆయన కృషి ఇరు దేశాలకు శాశ్వత వార సత్వాన్నిచ్చింది. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అమెరికా ప్రజలకు నా ప్రగాఢ సానుభూతి' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, జిమ్మి కార్టర్ 1978లో భారత్ పర్యటించారు. అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, ప్రధాని మొరార్జీ దేశారులను కార్టర్ కలిశారని, ఆ సందర్భంగా భారత పార్ల మెంటు నుద్దేశించి కూడా ఆయన ప్రసంగించారని మోడీ గుర్తు చేశారు. భారత్‌లో పర్యటించిన అమెరికా మూడో అధ్యక్షుడు జిమ్మీ కాగా. ఎమర్జెన్సీ ఎత్తివేసిన అనంతరం జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనదేశంలో పర్యటించిన తొలి యూఎస్ అధ్యక్షుడు ఆయనే. జనవరి 1978 మొదటి వారంలో భారత్‌లో పర్యటించిన నేపథ్యంలో పార్లమెంటులోనూ ప్రసంగించారు. దేశ రాజధానికి సమీపంలోని పలు ప్రాంతాల్లో నూ కలియతిరిగారు. సతీమణితో కలిసి హరియాణాలోని దౌలత్‌పుర్ నసీరాబాద్ గ్రామంలో పర్యటించారు. అనంతరం ఆయనకు గుర్తుగా ఆ గ్రామం పేరును 'కార్టర్‌పురి'గా మార్చడం గమనార్హం. గతంలో భారత్‌లో పర్యటించిన ఆయన.. ముంబయి సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో సేవలందించారు. ఆ సందర్భంలో స్వయంగా కార్పెంటర్‌గా అవతారమెత్తారు. అంతకు ముందు అధ్యక్షుడి హోదాలో భారత్‌లో పర్యటించగా.. ఇందుకు గుర్తుగా హరియాణాలో ఓ గ్రామానికి కార్టర్‌పురి అని పేరు పెట్టడం విశేషం. మహారాష్ట్రలోని లోనావాలా సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ పేద కుటుంబాలకు 100 ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందులో పాల్గొనేందుకు అక్టోబర్ 2006లో భారత్ కు వచ్చిన కార్టర్.. సతీమణి రోసలిన్‌తో కలిసి ఓ వారం పాటు ఇక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా జిమ్మీ కార్టర్.. కార్పెంటర్‌గా సేవలందించారు. దాదాపు 2వేల మంది అంతర్జాతీయ, స్థానిక వాలంటీర్లతో కలిసి పనిచేశారు. హాలీవుడ్ నటుడు బ్రాడ్ పిట్, బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం వంటి ప్రముఖులు ఈ వాలంటీర్ల జాబితాలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడిగా (1977 నుంచి 1981 వరకు) పనిచేసిన జిమ్మీ కార్టర్‌కు గృహ నిర్మాణంలో నైపుణ్యాలు తెలుసు. వైట్‌హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఈ క్రమంలో 1984 నుంచి ఏడాదిలో ఒక వారం పాటు స్వచ్ఛంద సంస్థ కోసం స్వయంగా పనిచేసేందుకు నిర్ణయించు కున్నారు.

# మల్లన్న సేవలో గవర్నర్ సతీమణి

**నంద్యాల,డిసెంబర్30(ప్రజాక్షేత్రం:**

శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సతీమణి సుధాదేవ్ వర్మ సోమవారం దర్శించు కున్నారు. ముందుగా గవర్నర్ భార్యకి శ్రీశైలం ఆలయ కార్యనిర్వ హణ అధికారి ఎం.శ్రీనివాసరావు ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఆలయ మర్యాదలతో వేద పండితులు, అర్చక స్వాములతో ఘన స్వాగతం పలికారు. అలాగే ఆలయ ప్రాంగణంలో సందర్శించిన అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనము చేయగా ఆలయ ఈవో స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని గవర్నర్ సతీమణికి అందజేశారు.

# విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

మెదటిపేజీ తరువాయి

ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. ‘బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది‘ అని ఆవేదన వ్యక్తంచేశారు.ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

# కాశ్మీర్‌ను కప్పేసిన మంచు దుప్పటి

మెదటిపేజీ తరువాయి

పరీక్షల నియంత్ర ణాధికారి డాక్టర్ మజిద్ జమాన్ తెలిపారు. పరీక్షలను సకాలంలో నిర్వహిస్తామ న్నారు. వాయిదా పడిన పరీక్షలకు కొత్త తేదీలు విడిగా జారీ చేయబడతాయన్నారు. కొత్త సంవత్సరానికి ముందు జమ్మూ కశ్మీర్‌లో మంచు భారీగా కురుస్తోంది. ఈ ప్రభావం జనవరి 1, 2 తేదీల్లో కూడా ఉంటుందని, కొన్ని కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు కూడా ఉన్నాయని వెదర్ రిపోర్ట్ అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత జనవరి 3, 6 తేదీల మధ్య కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ హిమపాతం ఉండవచ్చని వెల్లడించారు. దీంతో జమ్మూ డివిజన్‌లోని అనేక ప్రాంతాలు కూడా ప్రభావితం కానున్నాయి. వాతావరణం అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో ఆదివారం అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హిమపాతం కురిసింది. ఆ క్రమంలో మంచు తొలగింపు తర్వాత రెండో రోజు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. దీంతోపాటు దారిలో నిలిచిన వాహనాలను గమ్యస్థానం వైపు పంపించారు. బనిహాల్, ఖాజిగుండ్ మధ్య రోడ్లు జారడం కారణంగా, డ్రైవర్లు నెమ్మదిగా నడపాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇదే సమయంలో సింథాన్ రోడ్, సోన్‌మార్గ్-కార్గిల్ రోడ్, భదేర్వా-చంబా రోడ్‌తో పాటు జిల్లా రాజోరి, పూంచ్ నుంచి షోపియాన్ (కశ్మీర్) వరకు కలిపే మొఘల్ రోడ్‌లు ఇంకా మంచుతోనే ఉన్నాయి. వీటిని ఇంకా తెరువలేదు. వాతావరణం మెరుగుపడిన తరువాత శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు పునఃప్రారంభించబడ్డాయి. పర్యాటకులు, ప్రయాణికులు ట్రాఫిక్ విభాగం సలహా ప్రకారం ప్రయాణించాలని సూచించారు. అలాగే నేటి నుంచి రైలు సర్వీసులను కూడా పునరుద్ధరించారు. అయితే ఈ రోజు విస్టాడోమ్ సేవలు రద్దు చేయబడ్డాయి.ఈ క్రమంలో లోయలోని చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 2 నుంచి 6 డిగ్రీలు తక్కువగా ఉంది. ఆదివారం రాజధాని శ్రీనగర్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 4.7 డిగ్రీల నుంచి 4.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. పహల్గామ్‌లో 5.8 డిగ్రీలు, గుల్మార్గ్‌లో 5.3 డిగ్రీల నుంచి మైనస్ 2.0 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. జమ్మూలో గరిష్ట ఉష్ణోగ్రత 20.5 కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 6.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. బనిహాల్‌లో 6.1 డిగ్రీల సెల్సియస్, బాటోట్‌లో 7.9, కత్రాలో 18.0, భదర్వాలో 10.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. లేహ్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 0.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గుల్మార్గ్‌లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువగా ఉండటం విశేషం.

# హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల

మెదటిపేజీ తరువాయి

యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొఫైల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్‌ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# 1800 మందితో 'బ్రహ్మాంజలి' మహా బృందనృత్యం

- విశాఖ సాగరతీరంలో మేను పులకింపజేసిన 'ఐటీడీసీ-2024' ముగింపోత్సవ ప్రదర్శనలు
- ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డ్యాన్స్ కాంగ్రెస్-2025 ఛైర్మన్‌గా కేవీ సత్యనారాయణ ఏకగ్రీవం



**విశాఖపట్నం,డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

నాట్యకారుల గజ్జెల సవ్వడి సాగర తరంగాలతో పోటీపడింది. చూడముచ్చటైన ఈ దృశ్యానికి వినీలాకాశంలో మువ్వన్నెల జెండాలతో రివ్వున ఎగురతూ కవాతు చేసే నావికాదళ విమానాలు, హెలికాప్టర్ల సన్నివేశం తోడవ్వడంతో వేలాదిమంది నాట్యాకళాకారులు, ప్రేక్షకులు హృదయకవాటాలపై మధురానుభూతులు సంతకం చేశాయి. సత్యభామ జెడ, చెరకుగడలతో కూడిన 'కూచిపూడి నాట్య పతాక 150వ ఆవిర్భావ' సందర్భంగా నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షుడు,ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకుడు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) సారథ్యంలో శుక్రవారం నుంచి మూడురోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన నాట్య క్రతువు ఆదివారం సాయంత్రం సాగరతీరంలో 1800మంది నృత్యకారుల బ్రహ్మాంజలి మహా బృందనృత్య ప్రదర్శన, మేటి ప్రదర్శనలు, పురస్కారాల ప్రదానంతో వైభవంగా ముగిసింది. మూడోరోజు ముగింపు ఉత్సవాలను ప్రఖ్యాత ఆంధ్రనాట్య నిపుణుడు కళాకృష్ణ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఐటీడీసీ ముఖ్య సలహాదారు వి.వి రమణ మూర్తి , డైరెక్టర్లు సాయి వెంకటేష్, కాశ్మీరా త్రివేది, జగబంధు జెనా, సజని వల్లభనేని, బాలకృష్ణన్, డాక్టర్ కేవీ సత్యనారాయణ, భారతీ శ్రీనివాస్, కేవీ రమణ తదితరులు వేదికపై జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్నారు. కూచిపూడి అగ్రహారానికి చెందిన సిద్ధేంద్రయోగి పీఠం ఛైర్మన్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి అంబాపరాకు.. శ్లోకాన్ని ఆలపించి 1800 నాట్యకారులచేత బ్రహ్మాంజలి మహా బృందనృత్యం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అటు సాగర తరంగాల ఘోష, ఇటు నర్తించే పాదాల గజ్జెల సవ్వడి వెరసి గుండె ఝల్లుమనే శబ్దతరంగాలు, కనువిందైన ఆ దృశ్యాన్ని తిలకించిన ప్రేక్షకులు మధురానుభూతి మూటగట్టుకున్నారు ఈ పందర్భంగా ఏర్పాటు చేసిన మేటి (ఎగిగెన్స్ పర్ఫార్మెన్సెస్) దేనికదే తన ప్రత్యేకత చాటుకున్నాయి. హైదరాబాదుకు చెందిన సందీప్ కుమార్ బృందం పేరిణి నాట్య ప్రదర్శనతో సాయంత్రం ఉత్సవం ఊపందుకుంది. ఆ తర్వాత కళాకృతి హైదరాబాద్ కళాకారుల బృందం ప్రదర్శించిన తమిళ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే కావడి, కరగం నృత్య ప్రదర్శనలతో రసహృదయాలను దోచుకుంది. కల్‌కతాకు చెందిన అనూరేఖాఘోష్ తన బృందంతో ప్రదర్శించిన కథక్ ప్రత్యేకాంశం ఆహూతుల్ని ఆద్యంతం రంజింపజేసింది. కేరళకు చెందిన సంగీతనాటక అకాడెమీ అవార్డు గ్రహీత అనుపమా మోహన్ కూచిపూడి నాట్య ప్రదర్శన సభాసదుల హర్షధ్వానాలందుకుంది. ఒడిషాకు చెందిన డాక్టర్ సుజాతా మహాపాత్రా బృందం ఒడిస్సీ నాట్యప్రదర్శనతో హర్షధ్వానాలందుకున్నారు. తెలంఆణకు చెందిన సంగీతనాటక అకాడెమీ అవార్డు గ్రహీత డాక్టర్ పి. రమాదేవి చక్కటి కూచిపూడి నాట్యప్రదర్శనలో అద్భుతమైన హావభావాలొలికించి ఔరా అనిపించారు. ఢిల్లీకి చెందిన వుయ్‌ఆర్ వన్ బృంద వీల్ ఛైర్లపై అద్భుతంగా ప్రదర్శించిన భరతనాట్యం హృదయకలాటాలు తెరచింది అనంతరం పలువురు నిపుణులకు పురస్కార ప్రదానం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



**నారాయణపురం,డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

మల్లారెడ్డి గూడెం గ్రామ %దీజ్రీ% మాజీ బూత్ అధ్యక్షులు పందుల విజయ్ కుమార్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ?10,000/- భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డా. బూర నర్సయ్య గౌడ్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర్ నరసింహ,మండల కిసాన్ మోర్చా ప్రదాన కార్యదర్శి నర్రి నర్సింహా కురుమ,జిల్లా కార్యవర్గ సభ్యులు నందగిరి జగత్ కుమార్,మండల కార్యదర్శి బూస శీను,నాయకులు కట్కూరి వెంకటేశ్ గౌడ్,మల్లారెడ్డి గూడెం గ్రామ బూత్ అధ్యక్షులు కొండూరు నవీన్ గౌడ్,బాతరాజు రాజు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బినోల గ్రామస్థులు



**నిజామాబాద్, డిసెంబర్30(ప్రజాక్షేత్రం):**

నవిపేట్ మండల పరిధిలోని బినోల గ్రామంలోని గ్రామస్థులంత కలిసి నిర్మిస్తున్న శ్రీ సింధూర వరసిద్ది వినాయక గుడి పున:నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని ఆందించాలని వినాయకుడి ఆలయ నిర్మాణానికి తోడ్పడాలని నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితను సోమవారం మర్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత సానుకులంగా స్పందించి తనవంతు సహాయాన్ని ఆలయనిర్మాణానికి ఆందిస్తానాని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బినోల సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, నరేష్,బ్రహ్మయ్య,కిట్టు,నరేష్,ప్రభు,గిరిష్ పాల్గొన్నారు.

## ఐద్వా మహిళ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత



**నిజామాబాద్, డిసెంబర్30(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు సోమవారం అసిస్టెంట్ కలెక్టర్ కు మురికి కాలువలపై ఐద్వా మహిళ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ఈ సమస్యను వార్డు కౌన్సిలర్లకు మున్సిపల్ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి గతంలో చాలా సార్లు తీసుకువెళ్లినట్టు స్థానికులు చెబుతున్నారు. 10వ వార్డు నాగరానికి సంబంధించిన టైలర్స్ కాలనీలో మురికి నీరు సరఫరా లేక ఎక్కడికక్కడ నిలువ ఉండడం వల్ల అక్కడే ఉంటున్న దాదాపు ఒక 50 కుటుంబాలు అనారోగ్యాల పాలవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారు. అలాగే మంచినీటి కొరత ఉండడం వల్ల బోరు ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి కాబట్టి మున్సిపల్ అధికారులు టైలర్స్ కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ ప్రజల్ని ఈ సమస్యల నుంచి విముక్తి కలిగిస్తారని విజ్ఞప్తి చేస్తున్నాము. లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లత రేఖ సుగుణ లక్ష్మి కవిత జ్యోతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఎస్పీ ఫ్యాషన్ మెన్స్‌వేర్ షాపు ప్రారంభం

**వలిగొండ,డిసెంబర్ 30 (ప్రజాక్షేత్రం):**



యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో ఎస్పీ ఫ్యాషన్ మెన్స్‌వేర్ షాపును ప్రొవైడర్ అఖిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలకు బట్టలు లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీను,కిట్టు,రమేష్, వెంకటేష్,మల్లేశం,జయరాజ్, శీను,బాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## శిరివెళ్ల సొసైటీ సహకార సంఘం రైతులు ఈ కేవైసీ చేసుకోవాలి

- సి ఈ ఓ మీర్జా మహాభూబ్ భేగ్





**సిరివేళ్ళ,డిసెంబర్30 (ప్రజాక్షేత్రం):**

శిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో అకౌంట్లు (సొసైటీ ఖాతాలు) కలిగినటువంటి రైతన్నలు ఈకేవైసీ చేసుకోవాలని శిరివెళ్ల సొసైటి సి ఇ ఓ మీర్జా మహబూబ్ భేగ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ ఖాతాదారుల యొక్క వివరాలను పర్సన్ ఇంచార్జ్ జె రాములు పరిశీలించినట్లు సీఈవో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్సన్ ఇన్చార్జి ఆదేశాల మేరకు సొసైటీలోని సభ్యత్వం ఖాతాలు ఉన్నటువంటి రైతులకు తెలియజేయడం ఏమనగా ఖాతా వివరాలు ఆయా గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం బదిలీ చేసిందని సూచించారు. ఈ సందర్భంగా సచివాలయాలలో ఓటీపీల ద్వారా గాని నేరుగా వెళ్లి గానీ ఈకేవైసీని చేపించు కోవాలన్నారు. ఈ కేవైసీ చేసుకోవడం వల్ల ప్రభుత్వ రాయితీలు లభిస్తాయని ఆయా సొసైటీలలో ఓటు హక్కు కలిగి ఉంటారని సొసైటి సి ఈ ఓ మీర్జా మహబూబ్ బేగ్ తెలిపారు.

## వలిగొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి:ఎస్ ఎఫ్ ఐ నాయకులు

**వలిగొండ,డిసెంబర్ 30 (ప్రజాక్షేత్రం):**



యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో చదువుతున్న 20 మంది విద్యార్థుల పై బాధ్యత భరోసా కల్పించాల్సిన ప్రిన్సిపాల్ గారే విద్యార్థినులపై దాడికి పాల్పడడం సరి అయినది కాదన్నారు. ఈ దాడిలో ఇద్దరు విద్యార్థినులకు చెయ్యి ప్యాచర్‌అయితే కనీసం తల్లిదండ్రులు పాఠశాలలకు వెళ్లి ప్రిన్సిపాల్ ను విచారిస్తే మాకు సంబంధం లేదు మీ పిల్లలు ఎక్కడ పడ్డారో తెలువదు అన్నారు. ఇలాంటి విధానాలు సరైనవి కాదన్నారు. వెంటనే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలన్నారు. ఇప్పటికీ 20 రోజులు గడుస్తున్న జిల్లా విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వెంటనే జిల్లా విద్యారంగా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్ ,కొలనుకొండ సతీష్, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా ధార్మిక ఇన్చార్జి కొప్పుల రాజశేఖర్ రెడ్డి





**వికారాబాద్, డిసెంబర్ 30 ( ప్రజాక్షేత్రం):**

బీజేపీ ధార్మిక సెల్ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ కి డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం జీవోను వ్యతిరేకిస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎక్సైజ్ ఆఫీస్ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ని కాల్చి వేయడం జరిగింది. ధార్మిక సెల్ ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి జీవోల వలన ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నింపుకోవడమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తుంది అని విధంగా దుయ్యబట్టారు. అర్ధరాత్రి మద్యం మత్తులో యువత రోడ్లపై తిరుగుతూ యాక్సిడెంట్స్ గురికావడం మరియు వారు మద్యం మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం మరోసారి ఆలోచించి జీవోను వెనక్కి తీసుకోవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, ప్యాట శంకర్,యాదగిరి, శివరాజ్, ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రాఘవేందర్, జి.అశోక్, సంతోష్,సురేష్, ఎస్ యాదగిరి, జై మహేష్ పాల్గొన్నారు.

## నూతన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎరువుల గోడౌన్ ప్రారంభం





**నారాయణపురం,డిసెంబర్ 30(ప్రజా క్షేత్రం):**

సంస్థాన్ నారాయణపురం సర్వేల్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎరువుల గోడౌన్ జర్మనీ మదర్ థెరిసా గ్రామీణ అభివృద్ధి సంస్థ నార్కట్ పల్లి వారి సహకారంతో నూతనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎరువుల చైర్మన్లు, సీఈవోలు,రైతు సంఘాల చైర్మన్లు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు మరో జర్నలిస్టే అండ

**ఆర్మూర్,డిసెంబర్30: (ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ పట్టణంలోని నవనాథ పురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుకు



ఆర్థిక సహాయాన్ని నవనాతపురం ప్రెస్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్ ఆధ్వర్యంలో సోమవారం బాధితుడికి అందజేశారు. పట్టణంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన అయ్యేడి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే పేర్కిట్ గ్రామానికి చెందిన జక్కం రమణయ్య అనారోగ్యానికి గురికావడంతో ఆయనను ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. జర్నలిస్టుల సంక్షేమానికి నవనాథపురం ప్రెస్ క్లబ్ ముందుంటుందని నిరూపించారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా నవనాతపురం సభ్యులు ముందుండి ఆదుకుంటామని అన్నారు. ఈ ఆర్థిక సహాయం అందించేందుకు తోడ్పడిన ప్రతి ఒక్క జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్,ఉపాధ్యక్షులు ముద్ర కోల వినోద్ కుమార్,టి యు డబ్ల్యూ జె ఐ జె యు జిల్లా ఉపాధ్యక్షులు పర్దేం సంజీవ్,సాత్పుతే శ్రీనివాస్,నీతిష్, రాజేందర్,దినేష్,కోసూరు మైపాల్, చరణ్ గౌడ్, మరియాల వెంకటేశం, విన్సెంట్, గటాడి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐఎం విశాఖ జిల్లా మహాసభల్లో 35 తీర్మానాలు ఆమోదం

## - సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు వెల్లడి



**విశాఖపట్నం,డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

సిపిఐఎం విశాఖ జిల్లా 24వ మహాసభలు పెందుర్తి, సుజాతనగర్‌లో ఈ నెల 28, 29 తేదీల్లో అత్యంత జయప్రదంగా జరిగాయని,ఈ మహాసభల్లో కార్మిక, రైతు, మహిళ, యువజ, విద్యార్ధి వంటి వివిధ వర్గాల ప్రజా సమస్యలను పరిష్కరించాలని సుమారు 35 తీర్మానాలు చేసి మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని సిపిఐఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మీడియాకు తెలిపారు.జగదాంబ సెంటర్‌లో ఉన్న నండూరి ప్రసాదరావు భవనంలో సోమవారం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జివిఎంసి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి.కృష్ణారావులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖపట్నంలో అత్యంత కీలకమైన సమస్య, ప్రజలెదుర్కొంటున్న సమస్య ఇళ్ళు, ఇళ్ళస్థలాలు, ఇళ్ళపట్టాలు, పేదల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్య అని వీటి సాధనకోసం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు ప్రజలను సమీకరించి పెత్తఎత్తున ఉద్యమించాలని తీర్మానించినట్లు తెలిపారు. పంచగ్రామలు, ఇనాం భూసమస్య, స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయిస్తూ సెయిల్‌లో విలీనంతో పాటు ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, జిల్లా సమగ్రాభివృద్ధి, స్థానిక యువతకు పరిశ్రమల్లో 75శాతం రిజర్వేషన్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అంతవరకు కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని, మహిళలపై హత్యలు, అత్యాచారాలు అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ సంస్థల్లో కొలువులు కల్పించాలని, జిల్లా గ్రంధాలయాన్ని తక్షణమే నిర్మించాలని, ఆస్తివిలువ ఆధారిత పన్ను, యూజర్ ఛార్జీలు రద్దుచేయాలని, ప్రతి మండలపరిధిలో ఒక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, మెట్రోరైలతో పాటు వాల్తేరు డివిజన్‌తో కూడిన రైల్వే జోన్ పనులు ప్రారంభించాలని, ఇఎస్ఐ 500 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీ విశాఖలో నిర్మించాలని, ఆర్టీసిలో ఎలక్ట్రికల్ బస్‌లు ఆర్టీసి సంస్థే నడిపి ప్రజారవాణా మరింత ప్రజలకు అందుబాటులో ఉంచాలని తదితర తీర్మానాలను జిల్లా మహాసభ ఆమోదించిందన్నారు. పై వాటిపై ప్రజలను సమీకరించి పార్టీ భవిష్యత్‌లో ఉద్యమ కార్యాచరణ చేపడుతుందన్నారు. వీటితో పాటు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దుచేయాలన్న ఉద్యమాన్ని కొనసాగించాలని మహాసభ కర్తవ్యంగా పిలుపునిచ్చిందన్నారు. వీటి సాధనకోసం ప్రజలు, కార్మికులు, మేధావులు కలిసి రావాలని కోరారు.ఈ మహాసభలో సిపిఐఎం జిల్లా నాయకత్వం 400మంది ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. జిల్లా కార్యదర్శిగా మరడాన జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులుగా డా?బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.పద్మ, కె.ఎం.శ్రీనివాసరావు, బి.జగన్, పి.మణి, వి.కృష్ణారావులతో పాటు మరో 16 మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఈ మహాసభ ఎన్నుకుందన్నారు.

### విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేని విశాఖ నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం వారు తమ సంఘం యొక్క డిమాండ్స్ న్యూబ్ ఎమ్మెల్యేకి వినతిపత్రం ద్వారా తెలియజేయడమైనది.



**విశాఖదక్షిణం,డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

వీటిలో ప్రధానంగా ముస్లింలకు ఖాభరిస్తాన్ ( ముస్లింల స్మశానవటిక ) లకు మరమ్మత్తులు చేసి వాటికీ ప్రాథమిక సదుపాయాలు కల్పించాలి, ప్రతి నియోజకవర్గం లోని రంజాన్, భక్రీద్ పర్వదినమున స్థలం ఇప్పించుట,అలాగే ప్రతి నియోజకవర్గం లో షాదిఖానా ఏర్పాటు చేయాలి, మేకల కబేలా దూరంగా ఉన్నందున నాలుగు దిక్కుల ఏర్పాటు చేయుట, ఆంధ్రప్రదేశ్ వక్స్ బోర్డు, మైనారిటీ కార్పొరేషన్, వెల్ఫేర్ ఆఫీసులకు కలెక్టరేట్ కార్యాలయములలో స్థలం కేటాయించి శాశ్వత భావనంలు కట్టుట,అలాగే ముస్లిం విద్యార్థుల మరియు నిరుద్యోగులు కొరకు ఉర్దూ పాఠశాలలు అభివృద్ధి, కంపిటేషన్ కొరకు కోచింగ్ సెంటర్ లు ఏర్పాటు,అలాగే ప్రభుత్వం కేటాయించిన 100 కోట్ల నిధులు విడుదల చేసి నష్టపోయిన మాంసం వ్యాపారులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో విశాఖ నూర్ బాషా ముస్లిం సంక్షేమ సేవ సంఘం నుండి షేక్ నాగూర్ (బంక్ ), షేక్ రెహమాన్, షేక్ బృహన్, షేక్ బాబ్జి, షేక్ నాగూర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లీ, కూతురి అదృశ్యం.!

## - పీఎస్‌లో పిర్యాదు చేసిన భర్త





**పెద్దేముల్ డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

తల్లి, కూతురు అదృశ్యమైన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దేముల్ మండల పరిధిలోని ఆత్కుర్ తాండ గ్రామానికి చెందిన కేతావత్ నరేష్, రేణుక లకు 2018లో వివాహం జరిగింది. వీరికి ఒక పాప శ్రీలత కూడా ఉంది.వీరు గ్రామంలోనే వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉండేవారు. అయితే ఆదివారం నరేష్ యొక్క భార్య రేణుకకు ఆరోగ్యం బాగాలేదని తన భర్త నరేష్ తో చెప్పింది. దీంతో నరేష్ నాకు పొలంలో పని ఉంది అని చెప్పడంతో.. భార్య రేణుక తాండూర్ ఆసుపత్రికి వెళ్తానని చెప్పి, తన కూతురు శ్రీలతను కూడా వెంబడి తీసుకువెళ్లింది. నరేష్ పొలంలో పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన భార్య రేణుక (24), కూతురు శ్రీలత (6),లు ఇంట్లో లేకపోయేసరికి ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యాడు.తన భార్య, కూతురు గురించి ఇరుగుపొరుగు వారికి అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశాడు.ఎవరు కూడా మాకు తెలియదు అని సమాధానం ఇవ్వడంతో, తన బంధువుల ఇంటికి వెళ్లి ఉంటుందేమోనని బంధువులకు కూడా అడిగి తెలుసుకున్నాడు. చివరకు ఎవరి నుండి ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో, సోమవారం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో నరేష్ తెలిపిన వివరాలు.. నా భార్య రేణుక ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు తన శరీరం పైన ఎరుపు రంగు చీర, జాకెట్ ధరించి ఉంటుంది. ఆమె చామనఛాయా కలర్ కలిగి ఉంటుంది అని వెల్లడించారు.నరేష్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

# శంకర్‌పల్లి పట్టణంలో కులానికి ఒక స్మశాన వాటిక






**శంకర్ పల్లి డిసెంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి పట్టణంలో కులానికి ఒక స్మశానవాటికలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే కొన్ని కులాల వారు స్మశానవాటికలను కబ్జా చేసుకుని వాటిల్లో తమ వారివే దహన సంస్కారాలు చేసుకుంటున్నారు. ఇతర కులాల వారిని ఆ స్మశాన వాటికలో రానీయడం లేదు. కాగా కొత్తగా ఒక స్మశాన వాటిక గొల్లవాగు ప్రక్కన ఏర్పాటు అవుతున్నది. రాజస్థానీ సమాజ్ వారు ఈ కొత్తగా స్మశాన వాటికను రిత్విక్ వెంచర్ ప్రక్కన నిర్మిస్తున్నారు. దీని సమీపంలోనే ఇండ్ల సముదాయాలు ఉన్నాయి. దీంతో రిత్విక్ వెంచర్ వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ ఇండ్ల పక్కనే శవాలను దహన సంస్కారాలు చేస్తే ఆ దుర్వాసనను భరించలేమని వాపోతున్నారు. ప్రభుత్వం వారు ఇటీవలే స్మశాన వాటికలో కొత్త దహన సంస్కారాలు కొరకు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్నవారు ఎవరైనా చనిపోతే అందులోనే దహన సంస్కారాలు చేస్తున్నారు. కాగా కొత్తగా నిర్మిస్తున్న రాజస్థానీ సమాజ్ స్మశాన వాటిక పనులు మున్సిపల్ కమిషనర్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిజిటల్ మీడియా సామాన్యుల స్వరం

## - డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి
## - మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి
## - డిఎంజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్
## -' డిజిటల్'కు సంతకాలు చేసి మద్దతు ప్రకటించిన వివిధ పక్షాలు



**మహబూబాబాద్, డిసెంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

సామాన్యులకు స్వరంగా పనిచేస్తున్న డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు. డి ఎం జే యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 నుండి జనవరి 5 వరకు తలపెట్టిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వివిధ పక్షాలతో 'సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ప్రారంభించారు. అధికారులు, రాజకీయ, ప్రజాసంఘాలు నాయకులు డిజిటల్ మీడియాకు మద్దతుగా సంతకాలు చేసి మాట్లాడుతూ.. సామాన్యుల గొంతుకగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో డిజిటల్ మీడియా ముందుంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బొడ్డు అశోక్ మాట్లాడుతూ.. గతంలో ప్రధాన మీడియా, పత్రికల్లో పనిచేసిన వారు ప్రస్తుతం డిజిటల్ మీడియా జర్నలిస్టులు డిజిటల్ మీడియాలోకి వచ్చి స్వతంత్ర జర్నలిస్టులు గా పని చేస్తూ సమాజ అభివృద్ధికి తమవంతుగా తోడ్పాటును అందిస్తున్నారని, డిజిటల్ మీడియా కు చట్టబద్దత కల్పించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రోజురోజుకి జర్నలిస్టుల పై దాడులు జరుగుతున్నాయని, మీడియా కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఆయా పక్షాలు మద్దతు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

**మద్దతు ప్రకటించిన 9 రాజకీయ,ప్రజా పక్షాలు..**

మద్దతు తెలిపిన వారిలో సిపిఐ, సిపిఎం, బిజెపి, బిజెవైఎం, కిసాన్ కాంగ్రెస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సిఐటియు జాతీయ మాల మహానాడు, గీత పనివారాల సంఘం మద్దతు ప్రకటించగా సీనియర్ జర్నలిస్ట్ గొల్లపల్లి విజయబాబు, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు పోరండ్ల లక్ష్మయ్య, చదల యాకాంతం, ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దామరగిద్ద గ్రామంలో జోరుగా సాగుతున్న మద్యం దుకాణాలు



**చేవెళ్ల డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండలం పరిధిలోని దామరగిద్ద లో జోరుగా సాగుతున్న మద్యం దుకాణాలు గ్రామస్థులు ఎంత మొత్తుకున్నా మద్యం అమ్మేవాళ్ళు వినకపోవడం చెప్తే గ్రామస్థులు పై గొడవ మా పిల్లల భవిష్యత్తు కరాబ్ అవు తుంది. మా భర్తను భవిష్యత్తు కూడా కనబడుతుందని గ్రామ ప్రజలు కోరడం జరిగింది. మద్యం పొద్దున్న ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ యొక్క దందా నడిపిస్తున్నారు. చేవెళ్ల ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వాళ్లకు చెప్పినా పట్టించుకోవడం, లేదు కనుక వీరిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలను కోరుతున్నారు.

### వికారాబాద్ మున్సిపాలిటీ లోని పలు వార్డు సమస్యల పై మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**వికారాబాద్,డిసెంబర్ 30 ( ప్రజాక్షేత్రం ):**

మున్సిపల్ కమిషనర్ కి దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి రామయ్య గూడ లోని వార్డ్ నెంబర్ 19 లో గల పలు సమస్యల సిసి రోడ్లు, కల్వర్టు పైన స్లాబ్, పాడైపోయిన బోర్ల బాగు చేయుటకు వినతి పత్రం అందజేయడం జరిగింది. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమృత్ జల్ పథకం కింద వికారాబాద్ మున్సిపాలిటీకి 12 కోట్లు కేటాయించిన విషయాన్ని దిశా కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తెలియజేయడం జరిగింది. పైన తెలుపబడిన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ గారు స్పందిస్తూ వారం రోజుల వ్యవధిలో పరిష్కారం చేస్తానని ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, ప్యాట శంకర్,యాదగిరి, శివరాజ్,ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి,జాయింట్ కన్వీనర్ రాఘవేందర్, జి.అశోక్, సంతోష్ , సురేష్, ఎస్ యాదగిరి,జై మహేష్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహణ



**భీంగల్, డిసెంబర్30(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండల కేంద్రంలోని ఐదవవార్డులో లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన ఐదు చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కృషితో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా పేద,సామాన్యప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఈపథకం ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని వారు తెలిపారు.లబ్ధిపొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్ర, మల్లెల లక్ష్మణ్,సుంకరి సురేష్,వంశీ,దినేష్,అనిల్ కిరణ్,రవి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.


### జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో పట్టుబడిన 39.549 కేజీలుల గంజాయిని ద్వంశం చేసిన జిల్లా పోలీసులు..



**నంద్యాల,డిసెంబర్ 30 (ప్రజాక్షేత్రం):**

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %IPS% ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని డోన్ టౌన్ ,ఆళ్లగడ్డ రూరల్, చాగల మర్రి, బండి ఆత్మకూరు,కొత్తపల్లి,నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్ మొదలగు పోలీసు స్టేషన్ లలో 17 %NDPS% కేసులలో సీజ్ చేసిన గంజాయి మొత్తం 39.549 కేజీలు వాటివిలువ 4,74,000/-రూపాయలవిలువగల గంజాయిని నేడు అనగా 30-12-2024వ తేదీన నంద్యాల నుండి అయ్యలూరు రోడ్డుకు పోవు దారిలో గల విజయ పాల డైరీ ఎదురుగా ఉన్న జనసంచారం లేని ఖాళీ స్థలంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %N%. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో మరియు మెంబర్ ఆఫ్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ వారి సమక్షంలో గంజాయిని డిస్ట్రక్షన్ చేయడం జరిగింది.

### అసంపూర్తిగా ఉన్న సింగాపూర్ రోడ్డు పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నాయకుల వినతి



**శంకర్‌పల్లి డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 1,9,10 సింగపురం వార్డుల పరిధిలో రెండు వరు సల ప్రధాన రహదారి రోడ్డు వాగు వరకు వేశారు. అసంపూర్తిగా ఉన్న మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సింగాపురం బిజెపి కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. వర్షం పడిన సమయంలో బురదలో నుండి ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు, పాదాచారులు రోడ్డుపై గుంతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ కొంత భాగం రోడ్డు సమస్యను తీర్చాలని కమిషనర్ ను కాలనీవాసులు కోరారు. కార్యక్రమంలో వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై గుంటూరులో అభిప్రాయ సేకరణ జరిపిన ఏకసభ్య కమిషన్

- ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ
- సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో కార్యక్రమం
- హాజరైన వివిధ సామాజిక వర్గాల నేతలు
- అభిప్రాయాలు తెలిపిన మంద కృష్ణ మాదిగ, పిల్లి మాణిక్యాలరావు, డొక్కా మాణిక్యవరప్రసాద్



**గుంటూరు డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా నేడు గుంటూరు కలెక్టరేట్ లో అభిప్రాయ సేకరణ జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రాలు అందించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం జరగాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. త్వరితగతిన వర్గీకరణ చేసి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం ఇటీవల రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా సభ్యుడిగా ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా రాజీవ్ రంజన్ మిశ్రా వివిధ జిల్లా కేంద్రాల్లో అభిప్రాయసేకరణ జరుపుతున్నారు. లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ, గత పాలకులు కొన్ని కులాలను భుజాన వేసుకున్నారని, తద్వారా మిగిలిన కులాల వారికి రిజర్వేషన్ల ఫలాలను దూరం చేశారని విమర్శించారు. ఆయా కులాలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా మేలు చేసేందుకు చంద్రబాబు ముందుకొచ్చారని తెలిపారు. రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందితేనే అంబేద్కర్ కల నిజమవుతుందని అన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ స్పందిస్తూ... మాదిగలు రిజర్వేషన్ ఫలాలను తక్కువగా పొందుతున్నారని వివరించారు. ఎస్సీ వర్గీకరణ చేయడమే న్యాయబద్ధం అని స్పష్టం చేశారు. దీనిపై మాలలు, మాదిగలు ఏకాభిప్రాయం కలిగి ఉన్నారని అనుకుంటున్నట్టు తెలిపారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మాలలు కూడా చెప్పడం గమనార్హం అని డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యానించారు.

# న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా జారీ చేసిన నియమ నిబంధనలు పాటించాలి

- నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి
- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు
- జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్‌తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- సంస్థాన్ నారాయణపురం ఎస్ ఐ జగన్



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని. ఎస్ ఐ జగన్ నారాయణపురం మండల ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల సూచనలు నిబంధనలు**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు. టపాసులు, డీజే లు నిషేధం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు. రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం మైనర్లుకు వాహనాలు ఇవ్వవద్దు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వవద్దు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్ ఐ జగన్ హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జగన్ కోరారు.

## పెద్దేముల్ నుంచి మా గ్రామాన్ని విడదీయొద్దు



- తాండూరు ఎమ్మెల్యేకు నర్సాపూర్ గ్రామస్తుల వినతి

**పెద్దేముల్ డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండలం నుంచి మా గ్రామాన్ని విడదీయోద్దని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని నర్సాపూర్ గ్రామస్తులు కోరారు. సోమవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల తట్టెపల్లిని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే తట్టెపల్లిలో నర్సాపూర్ గ్రామాన్ని విలీనం చేస్తున్నారని తెలిసి గ్రామస్తులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిశారు. తట్టెపల్లీకి నర్సాపూర్ గ్రామానికి మద్య 12 కిలో మీటర్ల దూరం ఉంటుందని తెలిపారు. మండల కేంద్రానికి వెళ్లి వచ్చేందుకు ఆటో, బస్సు సౌకర్యం కూడా ఉండదని వివరించారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావల్సి వస్తుంది అని తెలిపారు. అదే పెద్దేముల్ కేవలం 5 కిలోమీటర్లు అవుతుందని, గ్రామ ప్రజలు వెళ్లేందుకు వీలుగా వుంటుంది అని తెలిపారు. గ్రామస్తుల సౌకర్యార్థం గ్రామాన్ని పెద్దేముల్ మండలం లోనే కొనసాగించాలని, తట్టెపల్లిలో కలపొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గోపాలమిత్రల కాకినాడ జిల్లా నూతన అధ్యక్షుడిగా బెండ నానాజీ



**ప్రత్తిపాడు డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో గోపాలమిత్ర సంఘం కాకినాడ జిల్లా సర్వ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బెండ నానాజీ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పాడి రైతులకు, పశువుల పెంపకం, వాటికి తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, టీకాలు విషయంలో అవగాహన కల్పిస్తూ రైతుల ఆదాయం పెంచడంలో కీలకంగా వ్యవహరిస్థారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు కనీసవేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా అధ్యక్షులుగా బెండ నానాజీ, ఉపాధ్యక్షులుగా కె. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.సత్యన్నారాయణ, సహాయ కార్యదర్శిగా వై.సత్యన్నారాయణ, కోశాధికారిగా కె.సిహెచ్. అప్పన్న, కమిటీ సభ్యులుగా ఎస్.వెంకటలక్ష్మి, బి.రాజబాబు, ఎస్.ప్రసాద్, బి.కాశీ విశ్వనాథం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


## ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో నియోజవర్గంలో రోడ్లకు మహర్దశ



**ప్రత్తిపాడు డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మా ణానికి ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్యేక దృష్టి పెట్టారు. కూటమి ప్రభుత్వంతోనే రహదారుల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. ప్రత్తిపాడు మండలంలో వివిధ గ్రామాల కు చెందిన రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో నియోజకవర్గ శాసనసభ్యు రాలు దెబ్బతిన్న రోడ్ల పునఃనిర్మాణంపై దృష్టి సారించారు. దెబ్బతిన్న రోడ్లు నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే సత్యప్రభ సఫలీకృతమవుతున్నారు. మండలంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణాలకు అవసరమైన నాలుగు కోట్ల రూపాయలను సోమవారం ఆమె మంజూరు చేయించారు. ఉత్తరకంచి నుండి పెద్దిపాలెం వరకు 2.10 కిలోమీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి 1 కోటీ 50 లక్షల రూపాయలు, పెద్దిపాలెం నుండి గోకవరం వరకు సీసీ రోడ్డు 900 మీటర్ల మరియు బీటీ రోడ్ 1.5 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాలకు 1 కోటి 30 లక్షల రూపాయలు, గోకవరం, వేములపాలెం నుండి రౌతుపాలెం వరకు బీటీ రోడ్డు 1 కిలోమీటర్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు, లంపకలోవ ఆర్ అండ్ బి నుండి రాయవరం వరకు బీటీ రోడ్డు 2.5 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణమునకు 80 లక్షలు రూపాయలు మంజూరు అయినట్లుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభకు సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత కార్యదర్శి లొండ లోవరాజు, టి.రాయవరం సర్పంచ్ తటవర్తి సుబ్బారావు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## జగిత్యాలలో కుక్కపై చిరుత దాడి



**హైదరాబాద్ డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం రంగారావుపేట శివారులోని ఫాంహౌస్ సమీపంలో చిరుతపులి కుక్కను చంపేసింది. సోమవారం ఉదయం కుక్క కళేబరాన్ని గుర్తించిన గ్రామస్థుడు రమేష్ అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సయ్యద్ సత్తార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పగ్ మార్కులను పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ క్షేత్రాలను ఒంటరిగా సందర్శించవద్దని సూచించారు. ఈ ఘటనతో గ్రామంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చిరుతను వెంటనే పట్టుకోవాలని గ్రామస్తులు అటవీశాఖ అధికారులను కోరారు

## అభిమాని ఇంటికి ఎమ్మెల్సీ కవిత



**నందిపేట్ డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

రాజకీయనాయకులు తన అభిమానుల ఇంటికి వెళ్లడం తో ఆనందానికి అవధులు ఉండవు నందిపేట్ మండల కేంద్రంలో హద్వాల వినయ్ అలియాస్ కేటీఆర్ వినయ్ ఇంటికి ఎమ్మెల్సీ కవిత సోమవారం నాడు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి వారి అతిద్యాన్ని స్వీకరించారు. అక్కడే ఉన్న మరో అభిమాని ఇమ్రాన్ ఇంటికి వెళ్లి కాసేపు ముచ్చటించారు. ఇలా ఎమ్మెల్సీ కవిత రావడంతో ఆ కాలనిలో సందడి నెలకొంది అని స్థానికులు తెలిపారు.

## కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇల్లు దగ్ధం



**నిజామాబాద్ డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుంకరి గంగాధర్ ఇల్లు ప్రమాదవశాత్తు శనివారం షార్ట్ సర్క్యూట్ తో పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రమాదంలో తమ ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో బట్టలు, సామగ్రితోపాటు కూలి నాలి చేసి రూపాయి రూపాయి ఇంట్లో దాచుకున్న నగదు సుమారు 95 వేల రూపాయలు కాలిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కాలుతున్న మంటలను చుట్టుపక్కల వారు అలాగే ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆరుపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని గంగాధర్ కుటుంబ సభ్యులు కోరారు.


## తల్లిదండ్రులు సెల్ ఫోన్ కొనివ్వలేదనే కారణంతో యువకుడు ఆత్మహత్య



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 30(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఇల్లంగి సాకేత్ 21 సంవత్సరములు తన తల్లిదండ్రులు, తనకు కొత్త సెల్ ఫోన్ కొని ఇవ్వాలని అడగగా, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగుగా లేదని కొద్దిరోజుల తర్వాత కొనిస్తామని తల్లిదండ్రులు చెప్పగా, తన స్నేహితులందరూ మంచి మంచి సెల్ఫోన్లు వాడుతున్నారని, తనకు సెల్ఫోన్ లేదనే కారణంతో, ఇంట్లో ఎవరూ లేని సమయంలో, ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినాడు. తన కుమారుడి మరణం పై తనకు ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై భదవత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు





**హైదరాబాద్,ప్రజాక్షేత్రం**

తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లాలనుకునే వారకి దక్షిణమధ్యరైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. ఇప్పటికే ప్రయాగ్ రాజ్‌లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. గంగా.. యమునా.. సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం చేస్తే జన్మ .. జన్మల పాపాల నుంచి విముక్తి లభిస్తుందని హిందువులు నమ్ముతుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు ఐఆర్‌టిసి ప్రత్యేక ప్యాకేజీని ప్రవేశపెట్టింది.కుంభమేళా టూర్ ప్యాకేజీలో 8 రోజుల ( 7 రాత్రులు) పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలు దేరే ఈరైలు తెలుగు రాష్ట్రాల మీదుగా కాశీ.. అయోధ్య.. ప్రయాగ్ రాజ్ వెళ్తుంది. జనవరి 19 తేదీన సికింద్రాబాద్ లో ఈ ట్రైన్ ప్రారంభమవుతుంది. ఈ ట్రైన్ లో మొత్తం 576 సీట్లు ఉండగా వాటిలో స్లీపర్ 320.. థర్డ్ ఏసీ 206.. సెకండ్ ఏసీ 50 ఉన్నాయి. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో బోర్డింగ్.. డీబోర్డింగ్ కు అవకాశం ఉంటుంది.

## దేశం శోకసంద్రంలో ఉంటే రాహుల్ ఎక్కడ

- న్యూ ఇయర్ వేడుకల కోసం వియత్నాం వెళ్లారు
- బిజెపి నేత ఎక్స్ వేదికగా విమర్శలు



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం**

మన్మోహన్ సింగ్ మరణానంతరం పలు అంశాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడింది. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఒకవైపు దేశం మొత్తం సంతాపం వ్యక్తం చేస్తోందని బీజేపీ పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ నూతన సంవత్సర వేడుకల కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. మన్మోహన్ సింగ్ చితాభస్మ నిమజ్జనానికి కాంగ్రెస్, గాంధీ కుటుంబానికి చెందిన వారు ఎవరూ హాజరు కాలేదని బీజేపీ విమర్శించింది.బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా రాహుల్ గాంధీని విమర్శిస్తూ.. ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. '
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో యావత్ దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. మరోవైపు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారు. మాజీ ప్రధాని మరణంపై రాహుల్ గాంధీ రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ ప్రయోజనాల కోసం ఆయన మరణాన్ని కూడా ఉపయోగించుకున్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ సిక్కులను ద్వేషిస్తున్నాయి. ఇందిరా గాంధీ దర్బార్ సాహిబ్‌ను అవమానించిన తీరును మర్చిపోవద్దు' అని రాసుకొచ్చారు. మరోవైపు బీజేపీ ఆరోపణలపై కాంగ్రెస్ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా విదేశీ పర్యటనకు వెళ్లారని, దీని వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇది వారి వ్యక్తిగత అంశమని పార్టీ పేర్కొంది. ఈ పార్టీ విభజన రాజకీయాలను ఎప్పుడు విడనాడనుందని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ పేర్కొన్నారు. అయితే.. కుటుంబ గోప్యతను గౌరవిస్తూ.. మన్మోహన్ సింగ్ అస్తికలు నిమజ్జనం చేసేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబంతో పాటు వెళ్లలేదని పార్టీ మీడియా విభాగం అధిపతి పవన్ ఖేరా ఒక ప్రకటనలో తెలిపారు.

# ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి

- వైద్య,విద్యారంగంలో మోడల్‌గా నిలుపుతా
- ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి కృషి
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి




**ఖమ్మం,ప్రజాక్షేత్రం:**

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్లు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజాదీవెనలతో తనకు సేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పెరుగుతున్న టెక్నాలజీతో రూపం మార్చుకుంటున్న నేరం

- అందుకు అనుగుణంగా పోలీసులకు అత్యాధునిక శిక్షణ
- సచివాలయంలో సమీక్షించిన మంత్రి అనిత



**అమరావతి,ప్రజాక్షేత్రం**

టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులకు తగిన శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏపీ సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపైనా మాట్లాడారు. కేంద్ర హోం శాఖకు చెందిన పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఉన్నారు. పోలీస్,్గ÷ర్ సర్వీస్, జైళ్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించారు. ఈ సమీక్షకు హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ్గ÷ర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు, జైళ్ల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని..అలాగే రాష్ట్రానికి గ్రేహౌండ్స్, అప్పా సంస్థలు రావాల్సి ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని... ఈ అంశాలపై దృష్టి పెటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న నిధులు, రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన కేంద్ర సంస్థలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను హోం మంత్రి అనిత రాష్ట్ర పోలీసు అధికారులతో కలుస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# మంగళవారం రాత్రి ఫ్లైఓవర్లు బంద్

**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజా క్షేత్రం):**

న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ లో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో నగరంలోని అన్ని ఫ్లై ఓవర్లను బంద్ చేయాలని పోలీసులు నిర్ణయించారు.
డిసెంబర్ 31న రాత్రి 10 గంటల తర్వాత బైకులు, వాణిజ్య వాహనాలకు ఫ్లై ఓవర్లకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. గత ఏడాది అనుభవాల దృష్ట్యా అతివేగంతో దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారు.

**పోలీసుల ప్రత్యేక దృష్టి**

న్యూ ఇయర్ వేడుకలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిఘా వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత హైదరాబాద్ లక్ష్యాలను నిర్దేశించిన నేపథ్యంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాలు న్యూ ఇయర్ వేడుకలపై ఫోకస్ చేశాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు నగర శివారుల్లో జరిగే పార్టీలపై ప్రత్యేకంగా నిఘా పెట్టనున్నట్టు తెలుస్తోంది. అలాగే పలు జిల్లాల్లోని ముఖ్య నగరాల్లో, ఫామ్ హౌస్‌లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, హోటళ్లపై పోలీస్ శాఖ ఓ కన్నేసి ఉంచింది. న్యూ ఇయర్ వేడుకలపై సివిల్ పోలీస్‌తో పాటు నార్కోటిక్, ఎక్సైజ్, ఎస్ఓటి పోలీస్ విభాగాలు కూడా అలర్ట్ అయ్యాయి. వేడుకల్లో భాగంగా ఆకస్మిక తనిఖీలకు ప్లాన్ చేసుకున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్స్ , హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు ప్రారంభించారు. బార్లు, పబ్‌ల లైసెన్స్ తనిఖీ చేశారు.




**మైనర్లను అనుమతిస్తే కేసులే**

కొత్త ఏడాది వేడుకల్లో మైనర్లను బార్లు, పబ్‌లకు అనుమతిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. డీజేలతో హంగామా చేయవద్దని, నిషేధానికి సహకరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సౌండ్ పొలుష్యన్‌కు కారణంగా కాకుండా చూసుకోవాలని పబ్ యజమానులకు ఆదేశాలిచ్చారు.

# తెలంగాణ సీఎంకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ

**హైదరబాద్,డిసెంబర్30(ప్రజా క్షేత్రం):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ సిఎం చంద్ర బాబు నాయుడు లేఖ రాశారు.తిరుమల శ్రీవారి దర్శనాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతిస్తున్నట్లుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి,ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.
ప్రతివారం (సోమవారం నుంచి గురువారం) ఏదైనా 2 రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనం కోసం 2 లేఖలు, ప్రత్యేక దర్శనం కోసం 2 లేఖలు స్వీకరించబోతున్నట్లు లేఖలో సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



